## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:11 | volume:1 , Issue:11 | శుక్రవారం 8 ఆగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## ప్రధాని మోదీ పరీక్ష పే చర్చ కు గిన్నిస్ రికార్డు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'పరీక్ష పే చర్చ'ను 2018 నుండి విద్యా మంత్రిత్వ శాఖ 'మైగవ్' సహకారంతో నిర్వహిస్తోంది. ఇటీవల 2025లో జరిగిన ఈ ఎడిషన్‌కు "ఒక నెలలో సిటిజన్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో అత్యధిక మంది నమోదు చేసుకున్నారు. దీంతో ఇది కేవలం ఒకే నెలలో 3.53 కోట్ల రిజిస్ట్రేషన్లతో పౌర నిశ్చితార్థ వేదికపై అత్యధిక రిజిస్ట్రేషన్‌లతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి ప్రవేశించింది. ఈ మేరకు గత ఆగస్ట్ 4వ తేదీని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు అశ్విని వైష్ణవ్, జితిన్ ప్రసాద గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు గిన్నిస్ బుక్ సర్టిఫికెట్‌ను అందజేశారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు గిన్నిస్ బుక్ సర్టిఫికెట్‌ను అందజేయడం ఇది రెండవసారి. ఇంతకు ముందు 2015లో ఆయన పెట్రోలియం, సహజ వాయువు మంత్రిగా ఉన్నప్పుడు, 12.57 కోట్ల కుటుంబాలకు నగదు బదిలీని అందించడానికి "పహల్" (ఎల్‌పిజికి ప్రత్యక్ష ప్రయోజన బదిలీ) పథకం ప్రపంచంలోనే అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమంగా గుర్తింపు పొందింది. దీంతో అప్పుడు ఆయన రికార్డును క్రియేట్ చేశారు. తర్వాత మోదీ నేతృత్వంలో "పరీక్ష పే చర్చ" ఒక నెలలోనే అత్యధిక రిజిస్ట్రేషన్‌లను పొందిన పౌర నిశ్చితార్థ వేదికగా గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించింది. పరీక్షకు ముందు ప్రధాని మోదీ విద్యార్థులతో సంభాషించే ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలో అపారమైన ఉత్సాహాన్ని నింపింది. దీంతో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు చాలా మంది తల్లిదండ్రులు రిజిస్టర్ అయ్యారు. దీంతో మరోసారి ఆయన గిన్నిస్ బుక్ సర్టిఫికెట్ అందుకున్నారు. అయితే ఇప్పటివరకు, మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్యక్రమాలు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటుదక్కించుకున్నాయి. అందులో రెండు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నాయకత్వంలో అమలు చేయబడ్డాయి. వీటితో పాటు, అంతర్జాతీయ యోగా దినోత్సవం (2015), ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన కూడా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాయి.

## తెలంగాణలో మూడురోజులు భారీ వర్షాలు



**– ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ...**

తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం నల్గొండ, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది. శుక్రవారం నల్గొండ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. శనివారం నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, హన్మకొండ, వరంగల్, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, సంగారెడ్డి, భువనగిరిలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ పేర్కొంది. అత్యధికంగా కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 7.2 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయ్యింది.తెలంగాణవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, హన్మకొండ, వరంగల్, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, సంగారెడ్డి, భువనగిరిలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ పేర్కొంది. అత్యధికంగా కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 7.2 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయ్యింది.

## రెస్క్యూ ఆపరేషన్‌కు సవాల్‌గా మారిన ప్రతికూల వాతావరణం

**– హెలికాప్టర్‌లో 65 మంది తరలింపు...**

దేవభూమి ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ లో జల విలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. పవిత్ర చార్‌ధామ్‌లలో ఒకటైన గంగోత్రికి వెళ్లే మార్గంలోని ధరాలి గ్రామంపై మంగళవారం ఆకస్మిక



వరదలు విరుచుకుపడ్డాయి. కుంభవృష్టి కారణంగా వచ్చిన మెరుపు వరదలకు కొండచరియలు విరిగిపడి ఇళ్లు, హోటళ్లు, కార్లు కొట్టుకుపోయాయి. ఈ విలయంలో ఇప్పటి వరకూ ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అయితే, జలప్రళయాన్ని చవిచూసిన ధరాలి ప్రాంతంలో వరుసగా మూడోరోజు గురువారం కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరద ప్రభావిత ప్రాంతంలో చిక్కుకుపోయిన దాదాపు 65 మందిని హెలికాప్టర్ ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలించారు. అయితే, ఈ విపత్తులో ఎంతమంది తప్పిపోయారనేదానిపై స్పష్టత లేదు. శిథిలాల కింద వందలాది మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. చినూక్ హెలికాప్టర్లు, హెవీ-లిఫ్ట్ టెన్డం రోటర్ విమానం, ఛాపర్ల ద్వారా వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకుపోయిన వారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితులు సహాయక చర్యలకు సవాల్‌గా మారాయి. భారీ వర్షాలు, విరిగిపడుతున్న కొండ చరియల కారణంగా ధరాలీకి వెళ్లే రోడ్లన్నీ మూసుకుపోయాయి. దీంతో అక్కడ అనేక మంది టూరిస్ట్‌లు పలు ప్రాంతాల్లో చిక్కుకుపోయారు. గంగోత్రి, ఇతర ప్రాంతాల్లో చిక్కుకుపోయిన దాదాపు 274 మంది పర్యాటకులను రెస్క్యూ టీమ్ ఉత్తరకాశీ, డెహ్రాడూన్‌కు తరలిస్తోంది. అందులో 131 మంది గుజరాత్ వాసులు కాగా, 123 మంది మహారాష్ట్రకు చెందిన టూరిస్ట్‌లు.

## బీజేపీ అడ్డుకుంటోంది



– రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారు....
– రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరం...
– బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం...

ఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. నిన్న జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. అయితే నిన్న మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఇవాళ(గురువారం) మీడియాతో మాట్లాడారు.రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీ జనాభా లెక్కలు తెలుసుకునేందుకే కులగణన చేసినట్లు తెలిపారు. ఆ తరువాతే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో.. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చట్టం చేసిందని, చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు. నిన్నటి ధర్నాకు 100 మందికిపైగా ఎంపీలు మద్దతు ప్రకటించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే.. ధర్నాకు మద్దతు తెలిపిన డీఎంకే, ఎన్సీపీ ఎస్పీ ఇతర పార్టీల నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. కులగణన మోడల్‌ను రాహుల్, ఖర్గే ప్రశంసించారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు అందరూ జంతర్ మంతర్ నిరసన కార్యక్రమంలో కులాలకు అతీతంగా పాల్గొన్నారని తెలిపారు.

## సిట్ ముందుకు వెళ్లనున్న బండి సంజయ్



హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే పలువురు నేతలను విచారించిన సిట్ వారి నుంచి వాంగ్మూలాలను సేకరించిన విషయం తెలిసిందే.. అయితే తాజాగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను సిట్ విచారించనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను రేపు సిట్ అధికారులు విచారించనున్నారు. అనంతరం ఆయన వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేయనుంది. కేంద్ర హోం శాఖ అధికారులు ఫోన్ ట్యాపింగ్ విచారణపై ఆయనతో చర్చింస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ భేటీలో మాజీ పోలీస్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నట్లు సమాచారం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందన్న ఆరోపణలపై సిట్ విచారణ కొనసాగుతుంది. అయితే గతంలో తన ఫోన్, బంధువుల ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని బండి సంజయ్ ఆరోపించారు. ఇప్పటికే పలువురిని విచారించిన సిట్ ఆయన చేసిన ఆరోపణలపై బండి సంజయ్‌ను విచారించనుంది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఉన్న విషయం తెలిసిందే.

## ఈసీపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు



ఈసీకి వ్యతిరేకంగా అణుబాంబు లాంటి సాక్ష్యం ఉందంటూ లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడిందని.. బీజేపీ కోసం ఈసీ ఓట్లను దొంగిలించిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎగ్జిట్‌పోల్స్‌కు , ఎన్నికల ఫలితాలకు చాలా తేడా ఉందని.. మహారాష్ట్ర , హర్యానా ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని తెలిపారు. ఢిల్లీలో గురువారం రాహుల్ గాంధీ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర , హర్యానా ఎన్నికల్లో పోలింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను మాయం చేశారని పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటల తరువాత భారీగా పోలింగ్ నమోదయ్యిందన్నారు. మహారాష్ట్రలో 40 లక్షల రహస్య ఓటర్లను చేర్పించారని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ డేటాను ఈసీ తమకు ఇవ్వడం లేదని.. ఓటర్ల జాబితా కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఐదు వేర్వేరు తేదీల్లో ఈసీ ఓట్లను దొంగిలించిందన్నారు. కర్నాటకలోని మహదేవ్‌పూర్‌లో కూడా ఓట్లను దొంగిలించారన్నారు. ఒకే ఓటరు పేరు నాలుగు పోలింగ్ బూత్‌ల్లో చేర్పించారని.. 11 వేల మంది పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటేశారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒకే ఇంట్లో 80 మంది ఓటర్లు ఉన్నట్టు చూపించారని.. మహదేవ్‌పూర్‌లో 11965 మంది డూప్లికేట్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఒకే ఓటరు నాలుగు రాష్ట్రాల్లో ఓటేశాడని.. ఒకే ఓటరుకు కర్నాటక, మహారాష్ట్ర, యూపీలో ఓటుహక్కు ఉందని.. తెలిపారు. మహదేవ్‌పూర్‌లో లక్షా 250 ఓట్లు దొంగిలించారు.. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు...




**రామాయంపేట ఆగష్టు 7(మన వార్తా ప్రతినిధి నరేందర్)మెదక్ జిల్లా** రామాయంపేట మండల కేంద్రంలోని మూడవ మరియు నాలుగవ వార్డుల్లో కోటి రూపాయల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను గురువారం నాడు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశాల మేరకు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.వార్డుల్లో రోడ్ల పరిస్థితి గత కొంతకాలంగా తీవ్రంగా దెబ్బతినడం తో అభివృద్ధి పనులు చేపట్టారు దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా %జూ౬౩% రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాత రావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే మా ప్రాధాన లక్ష్యం అని.రోడ్డుపనుల ద్వారా ట్రాఫిక్ సౌకర్యం మెరుగవుతుందని. రామాయంపేట అభివృద్ధిలో మరో ముందడుగు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, సుందర్ సింగ్, ఎనిశెట్టి అశోక్, తోట కిరణ్, సంతోష్ దామోదర్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లి కనిపించడం లేదని కొడుకు పిర్యాదు



**జహీరాబాద్, ఆగష్టు 7 (మన వార్త):** జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామ నివాసితురాలు జంబుల బక్కమ్మ (49) భర్త జంబుల మణయ్య కనిపించడం లేదని బక్కమ కుమారుడు జంబుల వంశి పిర్యాదు చేసినట్లు జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. 4 జూన్ 2025 రాత్రి 9 గంటలకు భోజనం చేసి ఇంట్లో నే నిద్రించిందని, మరుసటి రోజు ఉదయం 6 గంటలకు ఇంట్లో కనపడ లేదని పిర్యాదులో పేర్కొన్నారు. కుమారుడు వంశి పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712661847, 8712656764 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలనిహొకోరారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**–కొడిమ్యాల:ఆగస్టు 7మన వార్త ప్రతినిధి శ్రీనివాస్....** ఈరోజు కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన పై ఓరియంటేషన్ కార్యక్రమం జరిగినది. ఇట్టి కార్యక్రమం పై మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి గార్లు మాట్లాడుతూ పిల్లలలో ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే నులిపురుగులను నివారించడానికి కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే "జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం" ఈ నెల 11 న జిల్లా వ్యాప్తంగా జరగనుంది.1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు మరియు కౌమార దశలో ఉన్న విద్యార్థులలో నులిపురుగుల సంక్రమణను తగ్గించడం, నులిపురుగుల వల్ల కలిగే పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి మందగించడం, శారీరక, మానసిక ఎదుగుదల లోపం వంటి సమస్యలను నివారించడం ద్వారా పిల్లలను ఆరోగ్యంగా ఉంచడమే దీని ఉద్దేశ్యం.పిల్లలందరికీ ఉచితంగా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయబడతాయి.అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ద్వారా ఈ మాత్రలు అందజేస్తారు.1 నుండి 2 సంవత్సరాల వయస్సు పిల్లలకు సగం మాత్ర (200 మి.గ్రా)2 నుండి 19 సంవత్సరాల వయస్సు పిల్లలకు పూర్తి మాత్ర (400 మి.గ్రా)ఈ మాత్రలను భోజనం చేసిన తర్వాత మాత్రమే మింగించాలి. చిన్న పిల్లల విషయంలో మాత్రను నమలడానికి ఇవ్వాలి లేదా నీటిలో కలిపి ఇవ్వాలి.ఈనెల 18 న మాత్రలు వేసుకోలేని పిల్లల కోసం, మాప్-అప్ డే నిర్వహించబడుతుంది.అనారోగ్యంగా ఉన్న పిల్లలకు మాత్రలు వేయకూడదు. ఏదైనా అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. మండలంలో 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు 8389 మంది ఉన్నారు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, సూపర్వైజర్లు వెంకట నరసమ్మ, అలివేలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు మరియు అంగన్వాడీ టీచర్లు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మల్యాలలో చేనేత దినోత్సవ వేడుకలు



**మల్యాల, ఆగష్టు 07(మన వార్త ప్రతినిధి)**
మల్యాల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కండేయ దేవాలయ ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకల్లో చేనేత వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న మెరుగు రాజేశంను సంఘ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత అని, అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతరంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని పలువురు తెలియజేశారు. గత పది సంవత్సరాల నుంచి సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కుల సభ్యులు తెలిపారు.

## గురుకుల విద్యార్థికి ఉత్తమ పురస్కారం...



**– అభినందించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి...**
**దేవరకద్ర,ఆగస్ట్07(మన వార్త ప్రతినిధి)**
వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థిని పల్లెపాగ సౌమ్యకు ఉత్తమ పురస్కారం లభించింది. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొత్తకోట గురుకుల పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థిని సౌమ్య బుదవారం నాడు చేనేత కార్మిక అంశాలపై మాట్లాడారు.కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆమెను గురువారం అభినందించి పాఠశాల ఉపాధ్యాయురాలు,అధికారులతో కలిసి పురస్కారం అందజేశారు.గత కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ చేతుల మీదుగా కూడా పురస్కారం అందుకున్న పల్లెపాగ సౌమ్యను పలువురు కొనియాడుతున్నారు.

## జాబ్ మేళాలో 30 మందికి ఉద్యోగాలు



**–జిల్లాలో నిరుద్యోగుల కొరకే ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళా....**
**–జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్....**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 7( మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం ఆగస్టు 7():ఏ యూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు కొత్తగూడెం నందు వివిధ భాగాలలో పనిచేయుటకు మొత్తం 30 ఖాళీలకు గాను ఉద్యోగాలు కల్పించేందుకు ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో 2025 ఆగస్టు ఏడో తారీఖు అనగా గురువారం నాడు జాబ్ మేళా ఎంపీడీవో ఆఫీస్ బాబు క్యాంపు కొత్తగూడెం నందు నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాకు అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో 132 మంది ఇంటర్వ్యూలకు హాజరైనారు అధికారులు 80 మందిని వారి వారి క్వాలిఫికేషన్ ను బట్టి అర్హులుగా గుర్తించి వారిలో 30 మంది ని ఎంపిక చేయడం జరిగింది. వీరికి జీతం 16 వేల నుండి మొదలవుతుంది ఇన్సెంటివ్ అలవెన్స్ ఉంటాయిఅని అర్హత సాధించని వారు నిరాశ చెందకుండా మరో జాబ్ మేళాలో వారు అర్హత సాధించాలని కోరిన జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి కొండపల్లి శ్రీరామ్.

## మంత్రి పొంగులేటి శ్రీ నివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఇండ్ల పంపిణీకి ఏర్పాట్లు



**హనుమకొండ ఆగస్టు 07(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ బాలసముద్రం లోని రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.గురువారం హనుమకొండ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేయనున్నామని, ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ ల వారీగా తాగునీరు,విద్యుత్తు, శానిటేషన్ సమస్యలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్,ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులుహొపాల్గొన్నారు.

## కాంగ్రెస్ యువ నాయకుల బీఆర్ఎస్‌లో చేరిక



**మేడ్చల్ జిల్లా ఆగస్టు 7 మన వార్త ప్రతినిధి అంతోని** :మల్కాజ్గిరిలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా యువకులు వలస నాయకత్వంపై నమ్మకమే ప్రధాన కారణం మల్కాజ్గిరి నియోజకవర్గం వినాయక్‌నగర్ డివిజన్ లోని సమతా నగర్‌కు చెందిన కాంగ్రెస్ యువ నాయకులు అధికార పార్టీ అయిన భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) లో చేరిక ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ నేతలు కొత్తగా పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి హర్షాతిరేకంతో స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వైస్ ప్రెసిడెంట్ ధర్మేష్ యాదవ్ యువ నాయకులు సంపత్ యాదవ్, భాను యాదవ్ తదితర యువ కార్యకర్తలు మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వం ప్రేరణగా నిలిచింది. ఆయన పని తీరు మాతో పాటు ఉన్న యువతలో విశ్వాసం కలిగించింది. అందుకే భవిష్యత్ రాజకీయ ప్రయాణాన్ని బీఆర్ఎస్ పార్టీలో కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నాం. అని వారు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జేఏసీ,వెంకన్న,పంజా శ్రీకాంత్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం...



**–మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్..**
**చిన్న శంకరం పేటఆగష్టు 7 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
బియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందివ్వడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానికతహసిల్దార్ మాలతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ హాజరయ్యారు, అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 843 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ చేతులమీదుగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 9964 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని వారన్నారు, డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా అందివ్వలేదని, ఏ గ్రామంలో కూడా పూర్తిస్థాయిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఇందిరమ్మ ఇల్లు అందివ్వడం జరిగిందని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పేదవారి సొంతింటి కల నెరవేరేందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తేవడం జరిగిందని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, చిన్న శంకరంపేట తహశీల్దార్ మాలతి, జంగారయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, ఏకే యాదవరావు, శ్రీమాన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజు రెడ్డి, సుధాకర్, శిబిరాములు,జీవన్, రాజాసింగ్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలకు మించిన ఆహారం లేదు సూపర్వైజర్ రేణుక



**గంభీరావుపేట. ఆగస్టు 7 మనవార్త ప్రతినిధి..**
కేంద్రంలోని కేజీ టూ పీజీ ఆవరణలో ఉన్న సెక్టార్ వన్ సెక్టార్ 2 లోపిల్ల లకు తల్లిపాలు అత్యంత శ్రేష్టమనీ, చంటి పిల్లలకు చనుబాలిస్తేనే తల్లికి జన్మ ధన్యమైనట్లనీ సూపర్వైజర్ రేణుక అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో గురువారం రోజు తల్లిపాలవారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవిం చిన గంలోపు బిడ్డకు ముర్రుపాలు అందించడం ఎంతో శ్రేయస్కరమన్నారు. పిల్లల్లో తలిపాలు రోగానిరోధక శక్తిని పెంచుతాయన్నారు. తల్లి పాలల్లో ఎన్నో పోషక విలువలు ఉ ంటాయన్నారు. పుట్టిన రోజు పిల్లకు 6 నెలల వరకు తల్లిపాలు అందించాలన్నారు. ఆనంతరం గర్భిణులకు శ్రీమంత చేసి పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రేణుక, తో పాటు టీచర్లు ఏఎన్ఎం ఆయాలు తల్లులు పాల్గొన్నారు

## హర్ ఘర్ తిరంగా మండల స్థాయి కార్యశాల



**గంభీ రావుపేట. ఆగస్టు 7 మనం వార్త ప్రతినిధి...**
భారతీయ జనతా పార్టీ జాతీయ , రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు నేడు హర్ ఘర్ తిరంగా మండల స్థాయి కార్యాశాల మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కోడె రమేశ్ మండల కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారి త్యాగాలను భావితరాలకు తెలియపరచి జాతీయ భావాన్ని పెంపొందించే విధంగా మరియు 13 14 తేదీలలో గ్రామాలలో స్వతంత్ర సమరయోధుల యొక్క విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేయడంతో పాటు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆగస్టు 13 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఇంటిపై త్రివర్ణ పథకాన్ని ఎగరవేసి సాయంత్రం త్రివర్ణ పథకాన్ని గౌరవప్రదంగా అవనతం (తీసివేయాలి) చేయాలి మండల కేంద్రంలో త్రివర్ణ పతాకంతో ర్యాలీని నిర్వహించి ప్రతి ఇంటికి జాతీయ జెండాను అందించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బిద్ధి నర్సింలు దుంపటి ఎల్లెందర్ ప్రధాన కార్యదర్శి రామాపురం విగ్నేష్ గౌడ్ కార్యదర్శులు తోక స్వామి దేవరాజు కోశాధికారి గుర్రం నాగరాజుగౌడ్ శక్తి కేంద్రం ఇన్చార్జులు పత్యం ఆంజనేయులు భాష వేణి సత్యనారాయణ కొక్కు దేవేందర్ యాదవ్ భూత అధ్యక్షులు దేవేందర్ గౌడ్ మహేష్ యాదవ్ దేవేందర్ గౌడ్ రంగు దేవరాజు శ్రీనివాస్ గౌడ్ దండవేణి నర్సింలు పుల్యా నాయక్ దేవేందర్ నాయక్ జంగిటి రమేష్ పెంద్యాల బాలయ్య మెట్టు నవీన్ శ్రీధర్ గౌడ్ నాయకపు నరేష్ మంద శ్రీనివాస్ రోడ్డ రాజు మూడం నరేష్ రమేష్ దండవేణి హరీష్ నారాయణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రేపాకలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు..



**ఇల్లంతకుంట,ఆగస్టు 07 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలోని ఎస్సి అంగన్వాడీ కేంద్రంలో గురువారం తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడీ టీచర్ మీసాల హంసలీల మాట్లాడుతూ తల్లి పాలు శిశువుకు అమూల్యమైనవి. పుట్టిన వెంటనే ముర్రుపాలను ఇవ్వడం ద్వారా బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతుంది. డబ్బా పాలను వినియోగించేవారు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి, అని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హంసలీలతో పాటు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు స్రవంతి, ఆయా అంజలి, పలువురు తల్లులు, గర్భిణీలు, బాలింతలుహా పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా రక్షబంధన్ వేడుకలు...



**ఇల్లంతకుంట,ఆగస్టు 06 (మనవార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రక్షాబంధన్ వేడుకలు ఆద్యంతం ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా తాటిపెల్లి మహేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్షాబంధన్ సందర్భంగా విద్యార్థుల్లో సోదరభావన, సామాజిక సమరసత, జాతీయత, స్వదేశీ భావన, ఆధ్యాత్మికత, క్రమశిక్షణ మరియు దేశభక్తి వంటి విలువలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం అని తెలిపారు. విద్యార్థులు సమాజంలో జరుగుతున్న అసంఘీక శక్తులను ఎదుర్కొని, ధర్మమార్గాన్ని అనుసరించి మంచి విలువలతో జీవితాన్ని నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అక్కేం నాగరాజు, మంద వంశీకృష్ణ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## కందికట్కూర్ ఎంపీపీ పాఠశాలలో బాలల గ్రంథాలయ ప్రారంభోత్సవం..




**ఇల్లంతకుంట,ఆగస్టు 06 (మన వార్తా ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలోని ఎంపీపీ ఎస్ (ఎస్సీ కాలనీ) పాఠశాలలో గురువారం బాలల గ్రంథాలయాన్ని గాలిపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మేకల పావని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చదవడంపై ఆసక్తిని పెంచే ఈ గ్రంథాలయం ముఖ్య పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. తరగతులను పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. చిన్న చిన్న బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు, గాలిపల్లి స్కూల్ కాంప్లెక్స్ సీఆర్పీ మల్లేశం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చూడండి..



**–బోయిన్ పల్లి మండల సిపిఎం పార్టీ డిమాండ్...**
**వేములవాడ , ఆగస్టు 07 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలో పలు గ్రామాలలో యూరియా సరైన సమయంలో అందుబాటులో లేకపోవడం వల్ల వరి నాట్లు చాలా చోట్ల ఇంకా పూర్తి కావాల్సి ఉంది. ఖరీఫ్ సీజన్లో, రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఇటు పత్తికి, అలాగే వరి సాగుకు మండలంలో పూర్తిస్థాయి నిలువలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రభుత్వ అధికార యంత్రాంగం మేలుకొని బోయిన్ పల్లి మండలంలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురుజాల శ్రీధర్, రైతాంగం పక్షాన ప్రభుత్వ యంత్రాంగానికి పత్రిక ముఖంగా, విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి..




**జమ్మికుంట, ఆగస్టు 07( మన వార్త ప్రతినిధి):**
ఈనెల 11వ తేదిన జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హుజూరాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తెలిపారు. జమ్మికుంట మండల పరిషత్ లో మండల స్థాయి అధికారులకు ఎన్ డి డి మీద గురువారం కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి ఎన్ డి డి కార్యక్రమం విజయవంతం కావడం కోసం సలహాలు సూచనలు మండల స్థాయి అధికారులకు సూచించారు. మున్సిపల్ పరిధి మరియు మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయుటకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 11వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు వేసుకొని పిల్లలకు 18వ తేదీన వేస్తామని తెలిపారు. సోమవారం (11వ తేదీ ఆగస్టు) రోజు జరగబోయే జాతీయ నులిపురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రజాప్రతినిధులు, అధికారులు, పత్రికా ప్రతినిధులు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ ఎంపీడీవో, హేమలత మేడం ఎంఈఓ, డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, రమాదేవి అంగన్వాడి సూపర్వైజర్, మహేష్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్, నరేందర్ హెల్త్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో రక్షాబంధన్



**జమ్మికుంట, ఆగస్టు 07( మన వార్త ప్రతినిధి):**
ఇల్లందకుంట మండలం చిన్నకోమటి పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుత్తికొండ రాంబాబు ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల బాలికలకు రాఖీ లు కట్టించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అక్కా చెల్లి అన్నదమ్ముల అనుబంధానికి ప్రతి కథ రక్షాబంధన్ వేడుకలు పాఠశాలలో నిర్వహించడం ద్వారా తోటి విద్యార్థిని విద్యార్థులకు సోదర భావం కలుగుతుందని అన్నారు.

## జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిసిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్




**మేడ్చల్ జిల్లా ఆగస్టు 7 మనవడుతా ప్రతినిధి అంతోని :**
మల్కాజ్గిరి నియోజకవర్గంలోని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్ పరిధి లోని శ్మశానవాటికల అభివృద్ధి కోసం ప్రతినిధిత్వ పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా, కొన్ని శ్మశానవాటికలను మోడల్ శ్మశానవాటికలుగా అభివృద్ధి చేయాల్సిందిగా, సమగ్ర మౌలిక సదుపాయాల కల్పనతో ముందుకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా, డివిజన్‌లోని వివిధ కాలనీల్లో రోడ్డు అభివృద్ధి సహా పలు పౌర అవసరాలపై పౌర పనులకు సంబంధించిన ప్రతినిధి పత్రాన్ని కూడా సమర్పించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ స్పందిస్తూ, అవసరమైన అభివృద్ధి పనుల కోసం త్వరలోనే అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు అనిహాతెలిపారు.

## మోడల్ కళాశాలలో స్వాగత వేడుక(ఫ్రెషర్స్ డే) సంబరాలు



**పెబ్బేరు.ఆగస్టు07 (మన వార్త ప్రతినిధి)**
తెలంగాణ మోడల్ కళాశాల పెబ్బేరులో గురువారం (ఫ్రెషర్స్ డే)స్వాగత వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటర్మీడియట్ విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణతను సాధించాలని గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు తీసుకొచ్చి మోడల్ కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన జిసిడిఓ శుభలక్ష్మి మాట్లాడుతూ...కళాశాల అమ్మాయిలు క్రమశిక్షణను పాటిస్తూ చదువుకోవాలని నైతిక విలువలను పాటించాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ తూర్పింటి నరేష్ కుమార్ మాట్లాడుతూ... ఇంటర్ చదువు విద్యార్థి జీవితంలో కీలకమైనది. భావి భవిష్యత్తుకు బీజం ఇక్కడే పడుతుంది కాబట్టి స్వీయ క్రమశిక్షణతో కఠోర శ్రమ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చిన్న గోపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా రక్షాబంధన్...



**చేగుంట ఆగస్టు 7 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రఘుపతి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్లు అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ప్రతీక ఈ పండుగను జరుపుకుంటారు అని, ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళు ళ్ జరుపుకునే మహెూత్తరమైన పండుగ అని, పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్, చల్లా లక్ష్మణ్,రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, రాధా, రమ, రమదేవి, సరస్వతి, శ్రీవాణి,శారద, సురేందర్, ఉమాదేవి, ఉమా,ఉమామహేశ్వరి, హిమ వర్ష, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బండారు లోకేశ్వర్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు...




**-రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రా రావు నన్మానించిన బండారు లోకేశ్వర్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన 23వ వార్డు బిఆర్ఎస్ ఇందిరా నగర్ 23వ వార్డు మాజీ అధ్యక్షులు కాంటెస్టెడ్ కౌన్సిలర్ బండారు లోకేశ్వర్. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ పార్టీలో సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని కారణంతో గురువారం రోజు భువనగిరిలో జరిగినటువంటి భారతీయ జనతా పార్టీ బైకు ర్యాలీలో బండారు లోకేశ్వర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి సుమారు 100 మందికి పైగా భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకొని కండువా కప్పుకోవడం జరిగింది. పార్టీలో వారిన వారు మహిళా దీప , బోరిగం రాధిక , మాటూరి సుధా , బందెల లక్ష్మి , కర్కాల రమేష్ , గోపె రాజు , బర్రె మహేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో 23 వ వార్డు భారతీయ జనతా పార్టీ నాయకులు బండారు శివశంకర్ , గాయపాక పృథ్వీరాజ్ , గంగారం తేజ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో చేనేతకు పూర్వ వైభవం తెస్తాం



**-స్వదేశీ ఉద్యమం పూర్తిగా చేనేత రంగానికి ప్రాధాన్యత....**
**- చేనేత విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కుంట నర్సారెడ్డి.....**
**గజ్వేల్ ఆగస్టు 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా స్వదేశీ ఉ ద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత రంగానికి పూర్వ వైభవం తెస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు చేనేత కార్మికులు, చేనేత రంగాన్ని నిర్వీర్యం చేయగా, చివరకు దసరా పండగ సందర్భంగా పంపిణీ చేసిన చీరలను సైతం సూరత్ వంటి ప్రాంతాలలో కొనుగోలు చేసినట్లు ఆరోపించారు. చేనేత కార్మికులకు చీరల తయారీ ఆర్డర్ పేరిట వారిని నట్టేట ముంచినట్లు విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పెద్దపీట వేయడంతో పాటు చేనేత రంగానికి నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేనేత కార్మికులకు ఉపాధి, ఆర్థిక లబ్ది చేకూరేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఆర్టీసీ, పోలీసు, ప్రభుత్వ యూనిఫామ్, ఆరోగ్య విభాగాల్లో చేనేత కార్మికుల నుండి వస్త్రాలను కొనుగోలు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. అలాగే చేనేత కార్మికులకు పెన్షన్ పెంచడంతోపాటు రూ లక్ష లోపు పాత రుణాలు మాఫీ చేసినట్లు గుర్తు చేశారు. అలాగే చేనేత మిత్ర, నేతన్న భీమా, హెల్త్ కార్డులు తదితర వర్తింప చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా స్వదేశీ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆధునికత జోడిస్తూ కుటీర పరిశ్రమపై ఆధారపడిన చేనేత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. చేనేత ముడి సరుకుపై కేంద్రం విధిస్తున్న జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా ఆర్థికంగా ప్రయోజనం కల్పించినట్లు అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజారా%శీ%, మాజీ అధ్యక్షులు గాడిపల్లి శ్రీనివాస్, నేతలు గుండు లక్ష్మణ్, సబ్బని నరేష్, ప్రేమ్ కుమార్, మోనగారి రాజు, రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, డప్పు గణేష్, అజ్గర్, కన్నా యాదవ్, చెప్యాల శేఖర్, అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల కోరిక మేరకువెల్జాల్ గ్రామానికి ఐమాక్స్ లైట్లు



**ఆగస్టు 7 మన వార్తా ప్రతినిధి.**
వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరబాద్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి కలిసి గ్రామ అభివృద్ధికి నిధులతో పాటు ఐమాక్స్ లైట్లు కావాలి అనీ వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరడంతో ఈరోజు ఎంపీ మల్లు రవి వెల్జాల గ్రామపంచాయతీకి నాలుగు ఐమాక్స్ లైట్లు మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమనగ ల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ మా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల కోరికను మన్నించి మా గ్రామానికి నాలుగు ఐమాక్స్ లైట్లు మంజూరు చేసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ డాక్టర్ మల్లు రవికి ,స్థానికశాసనసభ్యులు కసి రెడ్డి నారాయణ రెడ్డి కి గ్రామ ప్రజల తరఫున ధన్యవాదలు తెలిపిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ మూర్తి,అంబాజీ, మాజీ ఉపసర్పంచులునరసింహులు. అజీజ్, నాయకులు పి అశోక్ బాబు, ఎండి ఆరిఫ్,కృష్ణయ్య గౌడ్,విష్ణు.రాజు, మల్లేష్,ఎండి.నసిర్, చింతకాయల లక్ష్మణ్. రమేష్ తదితరులు ఉన్నారు.

## హరి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 7( మన వార్తా ప్రతినిధి )**
బీజేపీ కొత్తగూడెం పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు రాంబాబు తండ్రి హరి నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. బుధవారం వారి దశదిన కార్యక్రమానికి కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజా భక్ష్, పూర్ణచందర్, షణ్ముఖ సాయి, చిట్టిబాబు, హత్తి రామ్, విగ్నేష్ , యుగంధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి నిరంతర ప్రక్రియ



**-పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం...**
**-రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ 10 లక్షలకు పెంచిన సీఎం రేవంత్ రెడ్డి...**
**సుమారు రూ. 16 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**
**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వర్తింపుపై చిత్తశుద్ధితో కృషి...**
**- డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి ....**
**గజ్వేల్ ఆగస్టు 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** ప్రాధాన్యత క్రమంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయనుండగా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా భావించాలని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ లో రూ 15,73,500 లక్షల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం కాగా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుండగా, ఇప్పటికే జిల్లాలో రూ 950 కోట్ల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసినట్లు స్పష్టం చేశారు. అలాగే 3967 రేషన్ కార్డులు అందజేయగా, పాత రేషన్ కార్డులలో 11 వేల మంది అర్హులైన వారిని గుర్తించి నమోదు చేసినట్లు చెప్పారు. పదేండ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూసిన పేదలకు న్యాయం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఉన్నత వర్గాలు భుజించే సన్నబియ్యం పేదలకు అందజేస్తుండగా, ఒక లక్షా 85 వేల కిలోల సన్న రేషన్ బియ్యం లబ్ధిదారులకు చేరిందని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు జిల్లాకు 12 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించగా, ఇప్పటికే 8 వేల ఇండ్ల పనులు చేపట్టి రూ లక్ష చొప్పున బిల్లులు పొందుతున్నట్లు చెప్పారు. అంతేగాకుండా రెండు లక్షల గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందజేస్తుండగా, గృహలక్ష్మి పథకం కింద 41 వేల మందికి రూ 22 కోట్ల సబ్సిడీతో రూ 500కే వంట గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ఏకకాలంలో రూ 2 లక్షల పంట రుణమాఫీ చేయగా, 32 లక్షల మంది రైతులకు రూ 3055 కోట్లు రైతు భరోసా కింద ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తుండగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెప్పారు. గజ్వేల్ అభివృద్ధికి అడిగిన అన్ని నిధులు కేటాయిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, కొండపోచమ్మ టెంపుల్ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సుఖేంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంజి యాదవ్, కొండల్ రెడ్డి, శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శివులు, అజ్గర్, దాత్తర్ పల్లి లక్ష్మణ్, కన్న యాదవ్, డప్పు గణేష్, దాయాల యాదగిరి, సురేష్, చెప్పాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనారాయణ కళ్యాణ ప్రసాదం అందజేత



**గజ్వేల్ ఆగస్టు 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారం లోని శ్రీ గౌరీ రేణుకా వాసవి బసవ లింగేశ్వర స్వామి ఆలయం లో ఇటీవల ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో నాగుల పంచమి వేడుకలు, శ్రీ లక్ష్మి నారాయణ స్వామి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు, గజ్వేల్ విజయ ఎలక్ట్రికల్ గుడాల శ్రీహరి కి గురువారం యాదగిరి గుట్టలో శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం ప్రసాదం అందజేసిన డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగుల పంచమి వేడుకలు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు,ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు



**- అంగన్వాడి ఉపాధ్యాయురాలు జి నారాయణమ్మ.....**
**గజ్వేల్ ఆగస్టు 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు అని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు జి నారాయణమ్మ పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు నారాయణమ్మ మాట్లాడుతూ... తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని, పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని సూచించారు. అలా పడితేనే బిడ్డ సంపూర్ణ అరోగ్యంతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని, ఈ పాలు శిశువుకు దివ్యౌషధంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. ఈ పాలతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని తెలిపారు. ఆరునెలల తర్వాత అనుబంధ ఆహారంతోపాటు తల్లిపాలు కూడా అందించాలని చెప్పారు. ఇలా బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉండదని అన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో తల్లులు పిల్లలకు అన్న ప్రసరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన ఎన్ సీ సంతోష్ గుప్త



**గజ్వేల్ ఆగస్టు 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
జాతీయ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సి సంతోష్ గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేనేత మగ్గం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ అందరికీ జాతీయ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ, చేనేత వస్త్రాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు, గజ్వేల్ లో చేనేత మగ్గం విగ్రహ ఏర్పాటు అభినందనీయం అని,మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్,పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం, మాజీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్,శ్రీనివాస్,పద్మశాలి యువజన అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ పద్మశాలి సంఘం సభ్యులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్



**✓ ఉప్పల వెంకటేష్లిఆగస్టు 7 మన వార్త ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ సంగాయిపల్లి గ్రామానికి చెందిన బొల్గం కొండల్ గౌడ్ మృతి చెందాడు. గ్రామ బీ.ఆర్.ఎస్ నాయకులు పబ్బ సంపత్ కుమార్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ తెలంగాణ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000మూడువేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వాడు సభ్యులు, ఉదయ్ శంకర్, తిరుపతయ్య, శేఖర్ గౌడ్, రవి గౌడ్, ఆనంద్ గౌడ్, యువ నాయకులు పబ్బ సంపత్, కేశవులు గౌడ్, నాగరాజు గౌడ్, సంతోష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బెంద్రం తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు..




**ఇల్లంతకుంట,ఆగస్టు 07 (మన వార్తా ప్రతినిధి ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బెంద్రం తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలను ఫౌండేషన్ సభ్యులు ఎంతో ఉత్సాహంగా,ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెంద్రం తిరుపతిరెడ్డి తో కేక్ కట్ చేపించి,స్వీట్లు పంచి,టపాసులు కాల్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి ప్రజలకు భోజనం అందించారు. ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ సందర్భంగా బి.టి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు బొల్లం ప్రసన్న మాట్లాడుతూ తిరుపతిరెడ్డి మండలంలోని అనేక పేద కుటుంబాలకు వివాహాల కోసం టేకు మంచాలు వితరణ చేయడం,ఆరోగ్య సమస్యలపై ఆర్థిక సహాయం చేయడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన సేవాభావం మా అందరికీ ఆదర్శం. ఆయన పుట్టినరోజు సందర్భాన్ని ఇలా ఘనంగా జరపడం మాకు గర్వకారణం అని తెలిపారు. తాను ఇచ్చిన మాటలను కొనసాగిస్తూ బెంద్రం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, ఈ మండల ప్రజలు నన్ను తమ కుటుంబ సభ్యులా భావిస్తుండడం నాకు గొప్ప గౌరవం. అందుకే నా వంతు సామాజిక బాధ్యతగా బి.టి.ఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు సహాయం చేయడం కొనసాగిస్తాను. ఈ కార్యాక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. ఈ వేడుకల్లో మండల బి.టి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు,లబ్ధిదారులు,అభిమానులు,మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ ల సాధనకై తరలివెళ్లిన పెన్షన్ దారులు



**-పెంచిన పెన్షన్లు అమలు చేసేదాకా ఉద్యమిస్తూనే ఉంటాం...**
**-ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ ఆడ్డూరి అనిల్ మాదిగ.....**
**-మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ...**
**ఎల్కతుర్తి ఆగస్టు 7 ( మన వార్త ప్రతినిధి)**
కాంగ్రెస్ హామీగా ఇచ్చిన పెన్షన్లు అమలు చేసేదాకా ఉద్యమిస్తూనే ఉంటామని అన్నారు ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ గురువారం రోజున మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో హసన్ పర్తి మండలంలోని ఎంటీఆర్ ఫంక్షన్ హాల్ లో జరగబోయే పెన్షన్ దారుల సన్మాహక సమావేశానికి బయలుదేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో వికలాంగులకు 6 వేల రూపాయలు వృద్ధులు, వితంతువులు,డయాలసిస్, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు 4 వేల రూపాయల పెన్షన్ అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అమలు చేస్తామన హామీ అమలు కాలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని లేని పక్షాన పెద్ద ఎత్తున ఆరోగ్యశ్రీ పథకం సాధించుకున్న తరహాలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టుతామని పేర్కొన్నారు. ఆగస్టు 13 తేదీన చలో హైదరాబాద్ లక్షలాది మంది వికలాంగులు వృద్ధులు వితంతులతో కూడిన భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు సభ నిర్వహణ జరగకముందే పెంచిన పెన్షన్లు అమలు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు పెన్షన్ల హక్కుల సాధనకై ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వి హెచ్ పీ యస్ జిల్లా నాయకులు మారుపాక రవి నార్లగిరి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ జిలుగుల అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాస్,ఐలయ్య పవన్ ప్రశాంత్ ఐలమ్మ రమేష్ రాధమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంకేపల్లి అంగన్వాడీ కేంద్రం-2లో తల్లి పాల వారోత్సవాలు



**వేములవాడ అర్బన్ ఆగస్టు 7 (మన వార్త ప్రతినిధి)**
వేములవాడ మండలం సంకేపెల్లి గ్రామం లో అంగన్వాడీ కేంద్రం-2 లో గురువారం రోజున తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ దేవలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు చిక్కటి పాలు (ముర్రుపాలు)అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతిముఖ్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ దేవలక్ష్మి, ఏఎన్ఎం సంధ్య, ఆశా వర్కర్ రేణుక, ఆయమ్మ మునమ్మ మరియు బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## బుర్ది పాడ్ గ్రామ రోడ్డు- పంట పొలం కాదు



**-రోడ్డును బాగు చేయ్యాలని సిపిఎం నిరసన...**
**జహీరాబాద్, ఆగష్టు 7 (మన వార్త):**
పూర్తిగా ధ్వంస మైన బుర్దిపాడ్ గ్రామ రోడ్డును వెంటనే బాగు చెయ్యాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జహీరాబాద్ మండలం లోని బుర్ది పాడ్ గ్రామానికి జాతీయ రహదారి 65 నుండి వెళ్ళే రోడ్డు అత్యంత దారుణంగా, ప్రమాదకరంగా తయారయిందని, గుంతల రోడ్డు తో ప్రజలు అనునిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని విచారం వ్యక్తంచేశారు. ఈ ప్రమాదాలను అరికట్టాలని, రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై నిలిచిన పెద్ద, పెద్ద గుంతల లోని నీళ్లలో మొక్కలు నాటి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జహీరాబాద్ మండల అధ్యక్షులు ఎస్ సుకుమార్, సిపిఎం గ్రామ పార్టీ శాఖ కార్యదర్శి నర్సిములు మాట్లాడుతూ, అనునిత్యం బుర్దిపాడ్ నుండి జహీరాబాద్ వెళ్లడానికి, స్కూలు విద్యార్థులకు, పరిశ్రమ కార్మికులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. రోడ్డును వెంటనే సరి చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు జహీరాబాద్ నియోజకవర్గం లో ఉన్నారా అని, ఇంత దారుణంగా రోడ్డు తయారైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చూస్తే ఆ శాఖ ఉన్నట్టు కనిపించడం లేదని, ఉంటే వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజలు వెళ్లడానికి ఇబ్బందులేని పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పస్తం తుల్జారాం, సంజీవులు, నర్సిములు, రత్నం, బి నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో ఇరిగేషన్ కార్యాలయం ఎదుట నిరసన



**సుజాతనగర్, ఆగస్ట్ 7(మన వారా)** సుజాతనగర్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఆఫీస్ ఎదుట బహిరంగంగా ధర్నా చేపట్టారు. సింగభూపాలెం ప్రాజెక్టు కుడి మరియు ఎడమ కాల్వల మరమ్మతులు తక్షణమే చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కున్సోత్ ధర్మా మాట్లాడుతూ, "కాల్వల్లో గడ్డి, చెత్తాచెదారంతో నీటి ప్రవాహం నిలిచిపోయింది. చెరువుల్లో నీళ్లు వదిలిన తర్వాత కూడా కాల్వలు మొరాయించడంతో పంట పొలాలకు నీళ్లు చేరడం లేదు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు," అన్నారు. ఈ నేపథ్యంలో ఈఈ కి వినతిపత్రం ఇవ్వడానికి రైతులు వెళ్లినప్పటికీ, మధ్యాహ్నం 12 గంటలు అయినా ఇరిగేషన్ కార్యాలయం తాళం వేసే ఉంది. అధికారులెవ్వరూ అందుబాటులో లేకపోవడంతో రైతుల్లో నిరాశ వ్యక్తమైంది. ఫోన్లో సంప్రదించిన రైతులకు అధికారులు, "మా వద్ద పండ్స్ లేవు, జీతాలనుంచి పెట్టుకోలేము. మీరు ఎవరినైనా అడుగండి," అని స్పందించారని చెప్పారు.రైతు సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరిపై రైతు సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "రైతును పట్టించుకునే విధంగా ప్రాజెక్టు కాల్వల మరమ్మత్తులు చేయాలి. చివరి పొలానికి నీళ్లు అందేలా చర్యలు తీసుకోవాలి," అనిహాడిమాండ్ చేశారు.

## గజ్వేల్ లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు



**-ఘనంగా చేనేత మగ్గం విగ్రహ ఆవిష్కరణ...**
**గజ్వేల్ ఆగస్టు 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
అగ్గి పెట్టేలో పట్టు వస్త్రాలు పట్టే విధంగా చేసే నైపుణ్యం గల చేనేత కార్మికులు బతుకులు నేడు దుర్భర స్థితిలో కొంత మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పద్మశాలి సంఘం, పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో చేనేత మగ్గం విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు తోడుగా ఉండి జీవనోపాధి కల్పించాలని మానవ జీవనశైలిలో చేనేత కార్మికులు ముఖ్యపాత్ర లో ఉన్నారని అలాంటి చేనేత కార్మికుల పరిస్థితులు లేడు దుర్భర స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రత్యేక రుణ సౌకర్యాలు అందిస్తూ పద్మశాలి యువతకు చేనేత రంగంలో నైపుణ్యం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, గజ్వేల్ లో చేనేత మగ్గం విగ్రహ ఏర్పాటుకు చేసిన నిర్వాహకులను,విగ్రహ ఏర్పాటుకు సహకరించిన అందరికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పద్మశాలి సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ గల్లి నుండి గాంధీ భవన్ వరకు కాంగ్రెస్ కుమ్ములాటలు



**-గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి....**
**గజ్వేల్ ఆగస్ట్ 07, మన వార్త**
గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో అడ్డగోలు హామీలతో, అమలు కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ అంటేనే గాంధీ భవన్ నుంచి గజ్వేల్ దాకా కొట్లాటలు, కుమ్ములాటలు దోచుకునుడు దాచుకునుడు సెటిల్మెంట్లు, స్కాములు తిట్టుకున్నాడు అని ఎద్దేవా చేశారు ఎక్కడ చూసినా ధర్నాలు రాస్తారోకోలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాల మీద ప్రతిపక్షాలు ప్రజాపక్షాలు అన్ని పక్షాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతున్న ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అసహ్యించుకుంటున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా అంచుల్లో ఉందని తెలిపారు .

## గజ్వేల్ పట్టణంలో చేనేత నేతన్న విగ్రహ ఆవిష్కరణ



**–చేనేతకు మద్దతు భారత సంప్రదాయానికి గౌరవం....**

**గజ్వేల్ ఆగస్ట్ 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
చేనేత కార్మికుల అంకితభావం, కళాత్మకత, కృషి ప్రతి వర్ణంలో కనిపించే గొప్పతనమే చేనేతకు ప్రాణం.ఈ చేనేత దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో నేతన్న విగ్రహావిష్కరణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజ్ గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ గజ్వేల్ బిజెపి కుటుంబ సభ్యులతో కలిసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహేష్ గజ్వేల్ బీజేపీ మండలం ప్రధాన కార్యదర్శి బారు అరవింద్ ,నాగు ముదిరాజ్, సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, గజ్వేల్ పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శిలు నాయిని సందీప్ కుమార్, పాల్గొనడం జరిగింది.

## హుజురాబాద్ లో పోలీసుల కార్డెన్ సెర్చ్..



**హుజురాబాద్ /జమ్మికుంట, ఆగస్టు07( మన వార్త ప్రతినిధి):** జిల్లా అడిషనల్ డిసిపి వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం ఉదయం హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, సిఐలు, ఎస్ఐలు వందలాది మంది పోలీసులతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. అనుమానంగా కనిపించిన వ్యక్తులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాహనాలను తనిఖీలు చేసి ఎలాంటి ధ్రువపత్రాలు లేని వాటిని సీజ్ చేశారు. ఇంటికి సంబంధం లేకుండా ఉన్న వ్యక్తులను పలు ప్రశ్నలు అడిగి ఆ ప్రాంతంలో వారు ఎందుకు ఉంటున్నారు, ఇంటి యజమానితో మీకు ఎలాంటి సంబంధం ఉంది అని అడిగి స్పష్టమైన వివరాలు తెలుసుకున్నారు. వేరే ప్రాంతం అయితే ఈ ప్రాంతానికి ఎందుకు వచ్చారో సరైన కారణాలు తెలుసుకొని సంతృప్తి పడిన తర్వాత వారిని పంపించారు. ఈ సందర్భంగా 55 ద్విచక్ర వాహనాలను, 9 ట్రాక్టర్లను, ఏడు ఆటోలను, మూడు కార్లను, రెండు బొలెరో వాహనాలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి వెంకటరమణ మాట్లాడుతూ నేటి యువత మత్తుకు బానిస కారాదని, మత్తు వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్న 1908 నెంబర్ కు గాని, 100 నెంబర్ కు గాని ప్రజలు డయల్ చేయవచ్చని అన్నారు. అపరిచిత వ్యక్తులకు తమ ఇండ్లను అద్దెకి ఇవ్వరాదని, ఖచ్చితంగా వారి వివరాలను, ఆధార్ కార్డును తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, రూరల్ సిఐ పులి వెంకన్న గౌడ్,జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ, రూరల్ సిఐ లక్ష్మినారాయణ, కరీంనగర్ సిఐలతో పాటు నలుగురు ఎస్ఐలు, 100 మంది కానిస్టేబుళ్లు, పలువురు పారా మిలిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు గుంటుకు మహేష్ జన్మదిన వేడుకలు



**గజ్వేల్ ఆగస్టు 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం కాంగ్రెస్ యువ నాయకుడు గుంటుకు మహేష్ జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ యువ నాయకుడు గుంటుకు మహేష్ జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న గుంటుకు మహేష్ కు మంచి రాజకీయ భవిషత్తు ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కొట్టాల శ్రీనివాస్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మన్నె కృపానందం, టిల్లు రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ.వహించాలి...




**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్చిన్న శంకరంపేట ఆగష్టు 7 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ లో 100% ఉత్తీర్ణత లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమున్న చోట వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్లకు అందుబాటులో వైద్యులు ఉండాలని, ప్రతి ఒక్కరి ఆరోగ్య నివేదికలు సిద్ధం చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని,రానున్న రోజుల్లో నిర్వహించే నూలు పురుగు దినోత్సవం, బోదకాలు నివారణ కార్యక్రమం మందుల పంపిణీ షెడ్యూల్ ప్రకారం సంబంధిత సిబ్బందితో విజయవంతం చేయాలని ఆదేశించారు, చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్లో 100. శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి సింధు, ల్యాబ్ టెక్నీషియన్ నర్సింలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మర్రి రాజశేఖర్ రెడ్డి....



**మేడ్చల్ జిల్లా ఆగస్టు 7 మన వార్త ప్రతినిధి అంతోని** :మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్)(ఎల్ వో సి)కి దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారుల చేతికి స్వయంగా చెక్కులను అందించారు. డివిజన్ ల చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మచ్చబొల్లారం డివిజన్,రమేష్,నేరేడ్ మెట్ నగర్ డివిజన్ వినాయక్ నగర్ డివిజన్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్యక్రమంలో పాల్గొన్న గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత,మాజీ కార్పొరేటర్ మురుగేష్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి,జేఏసీ వెంకన్న,జీకే హనుమంతరావు,మేకల రాము యాదవ్,చిన్న యాదవ్,నవీన్ యాదవ్,బైరు అనిల్,డోలి రమేష్,డిల్లీ పరమేష్,లక్ష్మణ్ యాదవ్,వెంకటేష్ యాదవ్,మధుసూదన్ రెడ్డి,చిన్నం శ్రీనివాస్,శివగౌడ్,బాలకృష్ణ,ప్రశాంత్ రెడ్డి,పవన్,రేవంత్ రెడ్డి సర్వే నరేష్,సుమన్ గౌడ్,ఉమేష్,ఫరీద్,సంపత్ యాదవ్,శ్రీనివాస్ శ్రీధర్ రెబ్బ వాసు,విజయ్ అరుంధతి శ్రీదేవి తదితరులు ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్..



**నిజాంపేట్ ఆగష్టు 7(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రక్షాబంధన్ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే రాఖీలు కట్టించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదర భావానికి నిలువెత్తు నిదర్శనం రాఖీ పండుగ అని అన్న చెల్లెలు అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలను పంచే ఈ రాఖీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్,ఉపాధ్యాయులు వెంకటస్వామి,రవీందర్,శ్రీనివాస్ చారి,దేవయ్య, వందన, సిఆర్పి రాజు, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే..



**నిజాం పేట ఆగష్టు 7 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గురువారం మినీ వాటర్ ట్యాంక్ ను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామాలలో మినీ వాటర్ ట్యాంకులు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని నీటిని వృధా చేయకుండా వాటర్ ట్యాంకులను వినియోగించుకోవాలన్నారు. గ్రామాలలో నీటి కొరత లేకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, తిరుమల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి, డైరెక్టర్ బాజా రమేష్, అబ్బా రెడ్డి, అమర సేనా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు పండ్లు పంపిణీ ..



**జమ్మికుంట, ఆగస్టు 07( మన వార్త ప్రతినిధి):**
హాజాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం అర్థ శాస్త్ర విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట అధ్యాపకులు, విద్యార్థులు, ఇన్చార్జి ప్రిన్సిపాల్ పట్టణంలోని బాలాజి చేనేత సహకార సంఘం కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్హా డాక్టర్ ఎస్.ఓ. కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో చేనేత రంగం పోషించిన పాత్రను కొనియాడారు.అర్థ శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కే. రాజేంద్రం మాట్లాడుతూ ప్రస్తుతం చేనేత రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. అనంతరం విద్యార్థులు,అధ్యాపకులు 40 మంది చేనేత కార్మికులకు పండ్లు పంపిణీ చేసి, జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళ పట్ల ఫోన్ లో అసభ్యకరంగా వ్యవహరించిన వ్యక్తి రిమాండ్ కి తరలింపు...




**వేములవాడ ఆగస్టు 07 ( మన వార్త ప్రతినిధి )**వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి ఒక మహిళ పట్ల ఫోన్ అసభ్యకరంగా మాట్లాడటం, వేధించటం వంటి చర్యల కారణం గా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించటం జరిగింది. అని వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ. అంజయ్య మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యకరం గా వ్యవహరించిన మహిళల ను శారీరకంగా మానసికంగా హింసించిన, ఫోన్ ద్వారా గాని సోషల్ మీడియా ద్వారా గాని మహిళల ను వేధించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని మహిళ లు వారి పై జరుగుతున్న చర్యలు మౌనంగా భరించద్దు. అని దైర్యం గా ముందు కు వచ్చి సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ జిల్లా షీ టీమ్ కి గాని సంప్రదించాలి. అని బాధిత మహిళ వివరాలు గోప్యం గా ఉంచుతాంహాఅని సూచించారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష



**హనుమకొండ ఆగస్టు 07(మనవార్త ప్రతినిధి):** భూసమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో భూభారతి దరఖాస్తుల విచారణ, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల తహసీల్దార్లను ఎన్నెన్ని దరఖాస్తులకు ఎన్ని నోటీసులు ఇచ్చారు, ఎన్ని విచారణ చేశారు, ఇప్పటివరకు ఎన్నింటిని పరిష్కరించారనే వివరాలను, ఒక్కరోజుకు ఎన్ని పరిష్కరిస్తున్నారు అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులలో విచారణ నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రతి రోజు కనీసం పది దరఖాస్తులపై విచారణ చేయించి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్హనుమకొండ కుడా ఆఫీస్ సమీపంలోని హనుమకొండ ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కరించటానికి తీసుకుంటున్న చర్యలపై ఆర్డీవో రాథోడ్ రమేష్,ఇతర అధికారుల తో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయాల నుండి ఆర్డీవో కార్యాలయానికి వచ్చే భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భువనగిరిలో భారీ బైకు రాలి...



**–బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన జిల్లా బిజెపి శ్రేణులు...**

**–యాదాద్రీశున్నీ సేవలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**


యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి మొదటిసారి వచ్చిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావుకి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం భువనగిరి పుర వీధులలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన అధిక సంఖ్యలో పాల్గొన్నటువంటి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో పార్టీ చాలా బలంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో ఎలాంటి ఎన్నికలు జరిగినా జిల్లా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తారని పార్టీని విజయ పథంలో నడిపిస్తారని ఆశ భవం వ్యక్తం చేశారు. జిల్లా నాయకత్వానికి తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని , తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు కాలేనీ హామీలను ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. నిన్న దేశ రాజధాని ఢిల్లీలో జరిగినటువంటి కాంగ్రెస్ ర్యాలీలో రాహుల్ గాంధీ ఎందుకు లేరు మల్లికార్జున కరిగే ఎందుకు రాలేదు..ఇండియా కుటమిలోని అన్ని పార్టీలు పాల్గొంటారని చెప్పినా మూడు పార్టీలు మాత్రమే ఎందుకు పాల్గొన్నాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు బిజెపి పార్టీ కట్టుబడి ఉంది..కానీ కాంగ్రెస్ పార్టీ ముస్లింల మెప్పు కొరకు బీసీలకు అన్యాయం చేస్తూ మత పరమైనటువంటి రిజర్వేషన్ కేటాయించడం కోసం కుటిల ప్రయత్నాలు చేస్తుందని , ఇట్టి చర్యలను బీసీలు నమ్మవద్దని , కేవలం అధిష్టానం యొక్క మెప్పు కొరకు మాత్రమే ప్రయత్నించే ఒక దద్దమ్మ తెలంగాణ ముఖ్యమంత్రి అని గాటుగా స్పందించారు. రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపికి పట్టం కడతారని బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు కలిసి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ తన పుట్టినరోజు కార్యక్రమాన్ని చేసి మూసి కాలువ ప్రక్షాళన చేస్తానని ఉత్తర కుమారుని వలె ప్రగల్బాలు పలికి మూసి పరివాహక ప్రాంత ప్రజలని మబ్బే పెట్టి మూసి ప్రక్షాళన ఆటకెక్కించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాసం వెంకటేశ్వర్లు , గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , జిల్లా ప్రభారి చాడ శ్రీనివాస్ రెడ్డి , సంస్థాగత ఎన్నికల జిల్లా ప్రభారి పాశం భాస్కర్ , మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ , రాష్ట్ర నాయకులు తాడూరు శ్రీనివాస్ , పడాల శ్రీనివాస్ , వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ , పోతంశెట్టి రవీందర్ , దాసరి మల్లేశం , నర్ల నర్సింగ్ రావు , రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి , జాతీయ దళిత మోర్చ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్ , స్టేట్ కౌన్సిల్ మెంబర్ పట్నం రోజా , రచ్చ శ్రీనివాస్ , ఏలే చంద్రశేఖర్ , శ్యాంసుందర్ రెడ్డి , జిల్లా పదాధికారులు , పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం , మండల అధ్యక్షులు , వివిధ మోర్చాల అధ్యక్షులు జిల్లా నలుమూలల నుండి విచ్చేసినటువంటి యువకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




**చేగుంట ఆగష్టు 7 (మన వార్త ప్రతినిధి నరేందర్)** సమయం చాలా విలువైనదని, కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. చేగుంట మండలం లో వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర హాస్టల్ ను . గురువారం ఆదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బోధన, నీరు , ఆహారం, సౌకర్యాలను అడిగి తెలుసుకోవడంతో పాటు ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థినిలను పలు ప్రశ్నలను అడిగారు. ప్రస్తుతం పోటీ ఎక్కువగా ఉందని, ఉన్నత చదువులు చదివిన వారు కూడా చిన్న చిన్న ఉద్యోగాల కోసం పోటీ పడుతున్నారని, చదువుతో పాటు నైపుణ్యాలు (స్కిల్స్) కూడా ఉంటేనే అనుకున్న ఉద్యోగం వస్తుందని వివరించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువు ఒక ఆయుధమని, లక్ష్యాన్ని పెట్టుకొని ప్రణాళికతో చదవాలని అన్నారు.

## భర్త తప్పి పోయినట్లు పిర్యాదు చేసిన భార్య



**జహీరాబాద్, ఆగష్టు 7 (మన వార్త):** జహీరాబాద్ పట్టణం హమాలీ కాలనీ లో నివాసం ఉండే షబానా బేగం అనే మహిళ తన భర్త యండి మోయిన్ (48) తండ్రి అజీమొద్దిన్ తప్పి పోయినట్లు 7-8-2025 న జహీరాబాద్ పట్టణ పోలీసులకు పిర్యాదు చేసింది. కూలి పని చేసే తన తేది 3-8-2025 ఉదయం 6 గంటలకు పనికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్ళాడు. ఇంత వరకు ఇంటికి రాలేదు. బంధువుల వద్ద, తెలిసిన వారి వద్ద అడిగినా ఆచూకీ తెలియలేదు. ఇట్టి విషయమై తన భర్త ఆచూకీ తెలుసుకోవాలని షబానా బేగం పోలీసులకు పిర్యాదు చేసింది. ఎస్ఐ కె వినయ్ కుమార్ మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మల్లి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ఆగస్టు 7 మన వార్త ప్రతినిధి అంతోని** :మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్)(ఎల్ వో సి)కి దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి శాసన సభ్యులు మల్రి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారుల చేతికి స్వయంగా చెక్కులను అందించారు. డివిజన్ ల చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మచ్చబొల్లారం డివిజన్,రమేష్,నేరేడ్ మెట్ నగర్ డివిజన్ వినాయక్ నగర్ డివిజన్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్యక్రమంలో పాల్గొన్న గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత,మాజీ కార్పొరేటర్ మురుగేష్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి,జేఏసీ వెంకన్న,జీకే హనుమంతరావు,మేకల రాము యాదవ్,చిన్న యాదవ్,నవీన్ యాదవ్,బైరు అనిల్,డోలి రమేష్,డిల్లీ పరమేష్,లక్ష్మణ్ యాదవ్,వెంకటేష్ యాదవ్,మధుసూదన్ రెడ్డి,చిన్నం శ్రీనివాస్,శివగౌడ్,బాలకృష్ణ,ప్రశాంత్ రెడ్డి,పవన్,రేవంత్ రెడ్డి సర్వే నరేష్,సుమన్ గౌడ్,ఉమేష్,ఫరీద్,సంపత్ యాదవ్,శ్రీనివాస్ శ్రీధర్ రెబ్బ వాసు,విజయ్ అరుంధతి శ్రీదేవి తదితరులు ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాదరణ పొందుతున్న పత్రిక మన వార్త పత్రిక



**హైదారాబాద్, ఆగస్టు 07( మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వుంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మన వార్త పత్రిక ముందుకెళ్తుందని పత్రిక యాజమాన్యం భూపతి సంతోష్ అన్నారు. చర్లపల్లి లోని మేడిపల్లి లో గల ప్రేస్ క్లబ్ లో గురువారం మన వార్త దిన పత్రిక లో పనిచేస్తున్న విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మన వార్త పత్రిక సీఇఓ భూపతి సంతోష్,డైరెక్టర్ యేబూసి సంపత్, స్టేట్ ఇన్చార్జి బీతోజు భాస్కర్ చారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మన వార్త పత్రిక స్థాపించి అంచలంచెలుగా ఎదుగుతూ పత్రిక సంచిక ప్రింట్ చేసి ఇతర పత్రికలతో పోటీ పడుతుందని చెప్పారు. అంకితా భావంతో నిజాలను నిర్భయంగా శక్షాధారాలతో రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ముందుకు వెళ్లాలని పాత్రికేయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల,మండలాల పత్రిక విలేకరులుహాపాల్గొన్నారు

## గొంతు సమస్యలు చిటికెలో తగ్గే టిప్స్!



వేసవి కాలంలో గొంతులో ఇన్ఫెక్షన్ వచ్చి దగ్గ ఇంకా అలాగే టాన్సిల్స్ వంటి సమస్యలు కూడా ఎక్కువగా వస్తాయని, దీని వల్ల నీరు తాగడానికి, మింగడానికి చాలా రకాలుగా ఇబ్బందిగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాతావరణంలో మార్పులు సంభవించినప్పుడల్లా దగ్గు, జ్వరం, కడుపు నొప్పి ఇంకా గొంతునొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యలు చాలా సాధారణం. ఇక మారుతున్న వాతావరణం వల్ల ప్రతిసారి పలకరించే సమస్యల్లో అతిపెద్ద సమస్య ఏంటంటే గొంతు ఇన్ఫెక్షన్. ఇక మీరు కూడా గొంతు ఇన్ఫెక్షన్‌తో ఎక్కువగా ఇబ్బంది పడుతుంటే ఇప్పుడు చెప్పే హోమ్ రెమెడీలు సహాయం పొంది ఈజీగా తగ్గించుకోవచ్చు. అవేంటంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం. గొంతు నొప్పి, శ్లేష్మం వంటి సమస్యల నుంచి ఉపశమనానికి ఆవిరి పట్టుకోవాలి. ఆవిరి మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది. స్టీమర్‌తో ఆవిరి పట్టేటప్పుడు దుప్పటి లేదా టవల్‌తో ముఖాన్ని కప్పుకోవాలి. కనీసం 5 నుంచి 7 నిమిషాల వరకు ఆవిరి పట్టాలి.ఒక లీటరు నీటిలో 1 టీస్పూన్ తులసి, ఎండుమిర్చి, ఎండు అల్లం, దాల్చిన చెక్కలను వేసి సన్నని మంటలపై బాగా వేడి చేయాలి. ఇందులోని ఔషధ గుణాలన్నీ నీళ్లలోకి వచ్చి కషాయం తయారు అవుతుంది. కషాయం తక్షణ ఉపశమనం కలిగిస్తుంది.వేసవి కాలంలో ఐస్ క్రీం, శీతల పానీయాలు తాగడం చాలా సరదాగా ఉంటుంది. కానీ అవి గొంతు నొప్పికి దారి తీస్తుంటాయి. శీతల పానీయాలు కూడా శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి. కాబట్టి పిల్లలు చల్లటి పదార్థాలు తినకుండా నివారించాలి.మనలో చాలా మంది బయట ఎండలో తిరిగి వచ్చిన తర్వాత, నేరుగా స్నానం చేయడానికి లేదా ముఖం కడగడం వంటివి చేస్తుంటారు. ఇది కూడా జలుబు, గొంతు నొప్పికి కారణం అవుతుంది. అందువల్ల, కొద్దిసేపు కూర్చున్న తర్వాత మాత్రమే నీళ్లను ముట్టుకోవడం మంచిది.ఎండ నుంచి ఇంటికి వచ్చిన వెంటనే ఏసీ, కూలర్ వేసుకుని కూర్చోవద్దు. ఇది వేడి, చలికి కారణమవుతుంది. దీని ప్రభావం గొంతుపై పడవచ్చు. మీరు ఏసీలో కూర్చోవాలనుకుంటే.. దాని ఉష్ణోగ్రత 25 డిగ్రీల లోపు ఉండేలా చూసుకోవాలి.

# ట్రిపుల్ ఆర్‌లో మహేష్ బాబు

## క్రాస్ ఓవర్ ఐడియా మామూలుగా లేదు



ఒక సినిమా విడుదలైన తర్వాత, ఈ పాత్రను నా ఫేవరెట్ హీరో చేస్తే ఎలా ఉండేది..? అనే ఆలోచన ప్రతి ప్రేక్షకుడిలోనూ ఒక్కసారైనా వస్తుంది. కానీ, సినిమా ఒక్కసారి రిలీజ్ అయితే ఆ పాత్రలో ఇంకొక హీరోను ఊహించడం మాత్రమే చేయగలం, చూసే అవకాశం మాత్రం ఉండదు. అయితే, ఇవన్నీ పాత కాలం మాటలు. ఇప్పుడు మీమ్స్, సోషల్ మీడియా యుగం నడుస్తోంది. ఈ నూతన ట్రెండ్‌లో క్రాస్ ఓవర్ వీడియోలు పేరిట అభిమానులు తమ ఫేవరెట్ హీరోల డైలాగ్స్‌ను ఇతర సినిమాల సీన్స్‌లో మిక్స్ చేస్తూ విపరీతమైన ఎంటర్టైన్‌మెంట్‌ను క్రియేట్ చేస్తున్నారు. ఇటీవల ఒక ఫన్నీ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోలో రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ ఆర్‌ఆర్‌ఆర్ విజువల్స్‌తో, మహేశ్ బాబు నటించిన ఖలేజా సినిమాలోని టాక్సీ రాజా క్యారెక్టర్ డైలాగ్స్ మిక్స్ చేశారు. ఈ క్రాస్ ఓవర్ వీడియోలో ఖలేజాలోని ఎవర్‌గ్రీన్ డైలాగ్స్‌ను ఆర్‌ఆర్‌ఆర్ యాక్షన్ సీన్స్‌తో ఫన్నీగా కట్ చేశారు. ఈ వీడియో దాదాపు 2.30 నిమిషాల నిడివితో ఉండగా, ఇది సినిమాటిక్ కామెడీ పండిస్తూ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ వీడియో ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది.ఇక ఖలేజా విషయానికి వస్తే.. : ఈ సినిమా 2010లో విడుదల కాగా, అప్పట్లో ఆశించిన స్థాయిలో రెస్పాన్స్ దక్కించుకోలేకపోయింది. అయితే ఆ తర్వాత టీవీ ప్రసారాల ద్వారా సినిమా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ముఖ్యంగా మహేశ్ బాబు చెప్పిన డైలాగులు, ఆయన కామెడీ టైమింగ్ సోషల్ మీడియాలో మీమ్స్ టెంప్లేట్స్‌గా మారాయి. కొంతమంది మీమ్ క్రియేటర్లకు ఖలేజా టెంప్లేట్‌లు లేకపోతే మీమ్స్ క్రియేట్ చేయలేనంతగా అయిపోయింది! ఈ క్రేజ్‌ను మేకర్స్ కూడా గమనించి ఖలేజా సినిమాను రీసెంట్‌గా రీ-రిలీజ్ చేశారు. ఈసారి మాత్రం థియేటర్లలో సూపర్ రెస్పాన్స్ దక్కించుకుంది. ఇక ప్రస్తుతం మహేశ్ బాబు రాజమౌళి దర్శకత్వంలో ఓ భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ చేస్తున్నాడు. %యూవీదీ% 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ప్రియాంక చోప్రా కూడా పవర్ ఫుల్ రోల్ పోషిస్తుంది.

# మంచు మనోజ్ కొత్త సినిమా..పోస్టర్ విడుదల...



టాలీవుడ్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నేటికి ఆయనకి 21 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సుదీర్ఘ ప్రయాణంలో మంచి విజయాలతో పాటు ఎన్నో ఒడిదుడుకులను కూడా ఎదుర్కొన్నారు. చాలా కాలంగా సినిమాలకి దూరంగా ఉన్న మనోజ్ ఇటీవల భైరవం అనే చిత్రంతో పలకరించాడు. మల్టీ స్టారర్ చిత్రంగా ఈ మూవీ అలరించింది. ఇక ఇప్పుడు మళ్లీ ఒక పవర్‌ఫుల్ సినిమాతో రెడీ అయ్యారు. తాజాగా "డేవిడ్ రెడ్డి" అనే టైటిల్‌తో మనోజ్ 21వ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని దర్శకుడు హనుమ రెడ్డి యక్కంటి డైరెక్ట్ చేయగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. విడుదలైన టైటిల్ పోస్టర్, మేకర్స్ విడుదల చేసిన సమాచారం ఈ ప్రాజెక్టుపై భారీగా ఆసక్తిని పెంచాయి. ఈ సినిమా కథ 1897 నుంచి 1922 మధ్యకాలాన్ని ఆధారంగా చేసుకుని రూపొందుతుంది. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొంటూ, కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడి కథగా ఇది తెరకెక్కుతోంది. మనోజ్ ఈ సినిమాలో ఇప్పటివరకు కనిపించని లుక్‌లో, ఒక విప్లవవాది పాత్రలో కనిపించనున్నారు. "మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించాడు%ఔ% ఢిల్లీలో పెరిగాడు%ఔ% ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించాడు అనే స్టేట్మెంట్‌తో రివీల్ చేసిన టైటిల్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇటీవల భైరవం సినిమాలో తన యాక్టింగ్ స్కిల్స్‌తో ప్రశంసలు అందుకున్న మనోజ్, ఇప్పుడు మిరాయ్ అనే చిత్రంలో విలన్‌గా నటిస్తున్నారు. అలాగే "డేవిడ్ రెడ్డి"లో మరింత పవర్‌ఫుల్‌గా కనిపించబోతున్నారు. సినిమా కేవలం యాక్షన్ డ్రామా కాదు, ఒక చారిత్రక నేపథ్యంతో కూడిన భావోద్వేగాలు, తాత్వికత కలగలిసిన హై ఓక్టేన్ డ్రామాగా రూపొందుతోందని తెలుస్తోంది.టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మనోజ్ 21 సంవత్సరాల జర్నీని బ్యాంగ్‌తో సెలబ్రేట్ చేస్తున్నారు. ఈసారి, ఒక నిర్భయ తిరుగుబాటు దారుడిగా వస్తున్నారు. టైటిల్ 'డేవిడ్ రెడ్డి'. ఇది 1897 - 1922 నేపథ్యంలో సాగే తీవ్రమైన చారిత్రక యాక్షన్ డ్రామా" అని చిత్రబృందం తెలిపింది. తాజాగా రిలీజ్ అయిన పోస్టర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేస్తోంది. మనోజ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచే అవకాశం ఉన్న ఈ చిత్రంపై అభిమానులు భారీ అంచనాలతో ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమా మనోజ్‌కి కంబ్యాక్ హిట్ ఇస్తుందా? అసలు "డేవిడ్ రెడ్డి" అనే పాత్రలో మనోజ్ ఎలా కనిపిస్తారు? అనేది తెలుసుకోవాలంటే కొద్ది రోజులు వేచి చూడక తప్పదు.

# సెమీస్‌లో సాత్విక్ జోడీ

## ముగిసిన ఉన్నతి పోరుజూ చైనా ఓపెన్



చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్/ చిరాగ్ షెట్టి జోడీ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. అయితే మహిళల సింగిల్స్‌లో వర్ధమాన షట్లర్ ఉన్నతి హుడా పయనం ముగిసింది. డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో సాత్విక్/చిరాగ్ జోడీ 21-18, 21-14తో మలేసియా జంట ఆంగ్ యూ సిన్/టో యీ యాని చిత్తు చేసింది. ఇక పీవీ సింధుకు ప్రీక్వార్టర్ ఫైనల్లో షాకిచ్చిన ఉ న్నతి..వరల్డ్ నెం. 4 అకానె యమగూచి చేతిలో పరాజయం చవిచూసింది. క్వార్టర్‌ఫైనల్లో హుడా 16-21, 12-21తో యమగూచి (జపాన్) చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది.

# బ్యాడ్‌గాళ్స్... కానీ మంచోళ్లు..!





అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'బ్యాడ్‌గాళ్స్'. 'కానీ చాలా మంచోళ్లు' ఉపశీర్షిక. రోహన్ సూర్య, మొయిన్ కీలక పాత్రధారులు. మున్నా ధూలిపూడి దర్శకుడు. బుధవారం ఈ సినిమా టైటిల్, మోషన్ పోస్టర్‌ను దర్శకులు చందూ మొండేటి, కృష్ణచైతన్య ఆవిష్కరించారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఎంతో మంది అమ్మాయిల నిజజీవిత కథలతో స్ఫూర్తిపొంది ఈ సినిమా తీశాను. తల్లిదండ్రులు అమ్మాయిలను అమ్మోరులా ధైర్యంగా పెంచాలని చెప్పే కథ ఇది. పాఠశాల విద్యార్థినులకు స్వీయరక్షణ కల్పించేలా ఒక సబ్జెక్ట్‌ను పెట్టాలి. ఇలాంటి అంశాల్ని చర్చిస్తూ సందేశాత్మకంగా సాగుతుంది' అన్నారు. ప్రతీ ఫ్యామిలీ చూడాల్సిన చిత్రమిదని నిర్మాతలు పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: అనూప్‌రూబెన్స్, సాహిత్యం: చంద్రబోస్, నిర్మాతలు: శశిధర్ నల్లా, సోమనర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్, దర్శకత్వం: మున్నా ధూలిపూడి.

# ప్రేమలో మృణాల్ ఠాకూర్..?



దక్షిణాది అగ్రనటుడు ధనుష్‌తో మృణాల్ ఠాకూర్ ప్రేమలో ఉందనే వార్తలు ప్రస్తుతం ముంబయి సినీ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. వీరిద్దరి డేటింగ్‌పై ఆంగ్ల మీడియాలో కథనాలొస్తున్నాయి. ఈ జంట ప్రేమబంధానికి కొద్ది మాసాల క్రితమే బీజం పడిందని అంటున్నారు. ఇటీవల జరిగిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ధనుష్ అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మృణాల్‌తో చనువుగా ఉన్న వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. కొన్ని నెలల క్రితం చెన్నైలో జరిగిన ఓ సినిమా ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ మధ్య తొలిసారి పరిచయం ఏర్పడిందని, అక్కడే వీరి ప్రేమప్రయాణానికి తొలి అడుగులు పడ్డాయని అంటున్నారు. ధనుష్ సోదరీమణులు కార్తీక, విమల గీత ఇన్‌స్టాగ్రామ్‌లో మృణాల్ ఠాకూర్‌ను ఫాలో కావడంతో డేటింగ్ వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది. ధనుష్ తన కుటుంబ సభ్యులకు మృణాల్ ఠాకూర్‌ను పరిచయం చేశారని అంగ్ల మీడియాలో వార్తలొచ్చాయి. తమ ప్రేమబంధంపై ప్రస్తుతం ఈ జంట గోప్యతను పాటిస్తున్నారని, సరైన సమయంలో అందరికి తెలియపరిచే ఆలోచనలో ఉన్నారని సమాచారం.గత కొద్దిరోజులుగా మీడియాలో వస్తున్న డేటింగ్ వార్తలపై ఈ తారలిద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. దాంతో డేటింగ్ రూమర్స్ నిజమేనని అభిమానులు భావిస్తున్నారు.

# సుందర్ డబుల్ ధమాకా.. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ ఆధిక్యం...




లార్డ్స్‌లో బంతితో మాయ చేసిన వాషింగ్టన్ సుందర్ (2-23) మాంచెస్టర్ టెస్టులోనూ మెరిశాడు. మూడోరోజు లంచ్ తర్వాత ఇంగ్లండ్‌ను గట్టి దెబ్బకొట్టాడు వాషీ. తొలి సెషన్ నుంచి క్రీజులో పాతుకుపోయిన ఓలీ పోప్(71)ను ఔట్ చేసి భారత్‌కు బ్రేకిచ్చాడు. ఆ కాసేపటికే డేంజరస్ హ్యారీ బ్రూక్(3)ను వెనక్కి పంపి ఇంగ్లండ్ స్కోర్ వేగాన్ని తగ్గించాడు. స్వల్ప వ్యవధిలో రెండు కీలక వికెట్లు పడినందున జో రూట్ (83) కెప్టెన్ బెన్ స్టోక్స్(4)లు జాగ్రత్తగా ఆడుతున్నారు. మరో ఎండ్‌లో జడేజా సైతం కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తుండడంతో ఇద్దరూ రన్స్ తీసేందుకు కష్టపడుతున్నారు. ప్రస్తుతానికి ఇంగ్లండ్ 5 పరుగుల ఆధిక్యంలో ఉంది. మాంచెస్టర్ టెస్టులో ఇంగ్లండ్ జట్టు పటిష్ఠ స్థితిలో నిలిచింది. రెండో రోజు బజ్ బాల్ ఆటతో ఓపెనర్లు బెన్ డకెట్(94), జాక్ క్రాలే(84)లు విధ్వంసం సృష్టించగా.. మూడో రోజు మిడిలార్డర్ క్రీజులో పాతుకుపోయారు. జో రూట్ (63 నాటౌట్), ఓలీ పోప్(70 నాటౌట్)లు భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ అర్ధ శతకాలతో చెలరేగారు. పేస్ దళం లో బౌన్స్‌తో ఇబ్బంది పెట్టినా వెరవని ఈ ద్వయం మూడో వికెట్‌కు రన్స్ జోడించింది. లంచ్ సమయానికి ఆతిథ్య జట్టు 2 వికెట్ల నష్టానికి 332 రన్స్ కొట్టింది.

# చెక్ చెప్పేదెవరో...నేటి నుంచి మహిళల చెస్ ప్రపంచ కప్‌ఫైనల్...



విశ్వ చెస్‌లో భారత్ ఆధిపత్యానికి తాజా నిదర్శనం..మహిళల వరల్డ్ కప్ ఫైనల్. శనివారం ఆరంభమయ్యే రెండు రోజుల తుదిపోరులో భారత్‌కుచెందిన కోనేరు హంపి, దివ్యా దేశ్‌ముఖ్ అమీతుమీ తేల్చుకోనున్నారు. 38 ఏళ్ల హంపి డిఫెండింగ్ వరల్డ్ ర్యాపిడ్ చాంపియన్ కాగా, 19 ఏళ్ల దివ్య వర్ధమాన సంచలనం. వరల్డ్ నెం. 5 హంపి, 18వ ర్యాంకర్ దివ్యా దేశ్‌ముఖ్ సెమీఫైనల్స్‌లో చైనా స్టార్లకు షాకివ్వడం విశేషం. ప్రపంచ కప్‌లో ఇద్దరు భారత క్రీడాకారిణులు ఫైనల్‌కు చేరడం చరిత్ర. టైటిల్ ఫైట్‌కు చేరడం ద్వారా గ్రాండ్‌మాస్టర్ హంపి, ఇంటర్నేషనల్ మాస్టర్ దివ్య ప్రతిష్ఠాత్మక క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు క్వాలిఫై అయ్యారు. క్యాండిడేట్స్ టోర్నీ ద్వారా ప్రపంచ చాంపియన్ జు వెన్‌జున్‌తో టైటిల్‌కోసం తలపడే క్రీడాకారిణిని నిర్ణయిస్తారు. ఇక..వరల్డ్ కప్ ఫైనల్లో శనివారం జరిగే క్లాసికల్ ఫార్మాట్ మొదటి గేమ్‌లో హంపి, దివ్య తలపడతారు. ఇరువురి మధ్య ఆదివారం రెండో గేమ్ జరగనుంది. ఒకవేళ రెండు గేమ్‌ల్లో విజేత తేలకపోతే..సోమవారం టైబ్రేకర్ నిర్వహిస్తారు. మరి ఈ ఆసక్తికర అంతిమ సమరంలో అనుభవజ్ఞురాలైన హంపి విజేతగా నిలుస్తుందా లేక దివ్య సంచలనం సృష్టిస్తుందా? ఎవరు నెగ్గినా వరల్డ్ కప్‌లో స్వర్ణ, రజత పతకాలు భారత్‌కే దక్కనున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com